

# సునీతి నియమం

పాలకూర సీతాలత

సునీతి, శ్రీహర్షల వివాహం జరిగి ఆరు సంవత్సరాలు అయినా, ఇద్దరు పిల్లలు పుట్టుకు వచ్చినా నిన్న మొన్న వివాహం జరిగిన నూతన వధూవరుల మాదిరి అనంతమైన అనురాగంతో, ఉంటారు. వారిలోని ప్రేమ గంధం ఇంకా ఆరి పోలేదు. అందరి ఆడవాళ్ళలోనూ లేనిదీ, సునీతిలో ఉన్నదీ అయిన ఒక గుణం ఆమె భర్తను ఒక్క రోజు కూడా విడిచి వుండలేక పోవడం. ఈ ఆరు సంవత్సరాలలోనూ ఆమె భర్తను ఒక్క రోజుకూడా దూరం కాలేదు అంటే అందులో అతిశయోక్తి ఏమీలేదు.

పెళ్ళయిన ఆరు నెలలకు, సాధారణంగా, ఆడ పిల్లలకు తల్లిదండ్రులపై గాలి మళ్ళడం, భర్తను బతిమాలి పుట్టింటికి చెక్కెయ్యడం జరుగుతుంది. సునీతి అలా చెయ్యలేదు. పుట్టింటికి వెళ్ళినా భర్తతోటే వెళ్ళింది. మళ్ళీ భర్తతోటే తిరుగు ప్రయాణం కట్టింది. "మరో నాలుగు రోజులు వుండివెళ్లు. శలవులేకపోతే అల్లుడు వెళ్ళిపోతాడు" అని తల్లిదండ్రులు అన్నారు.

"పోనీ, ఉండిపో సునీ! నేను ఎలాగో తంటాలుపడుతాలే, ఫర్వాలేదు" అని శ్రీహర్ష అన్నాడు. ససేమిరా వినలేదు

"వద్దండీ! నేను మిమ్మల్ని విడిచి ఉండలేను. మీరు లేకుండా నాకు రోజు గడవదు, ఇక్కడే వుండిపొమ్మని చెప్పి నన్ను శిక్షించకండి" అంది బతిమాలుతూ.

శ్రీహర్ష మాత్రం ఏమంటాడు?

"మరి, పెళ్ళికి పూర్వం ఎలా ఉండగలిగేవు?" అని అడిగేడు కొంటెగా.

సిగ్గుపడిపోయింది సునీతి.

"ఆసంగతివేరు, అప్పుడు మీరు ఎవరో తెలియదు. ఇప్పుడు మీ అనురాగం చవిచూసిన తర్వాత మీకు దూరమై ఉండలేను."

అది విన్నాక నిజానికి శ్రీహర్షకు కొంచెం గర్వం కల్గింది.

ఆ తర్వాత ఆమె గర్భవతి అయ్యింది.

"తొలిచూలు పుట్టింట జరగడం ఆచారం. ఏడో నెల వచ్చాక నిన్ను తీసుకువస్తాము" అని తల్లి ఆమెకు ఉత్తరం రాసింది.

"అమ్మో !... అన్ని నెలలు ఆయన్ను విడిచి వుండలేను... నేను రాను..." అని జవాబు రాసింది. ఆమెకు నచ్చచెప్పడానికి బయలుదేరి వచ్చారు తల్లిదండ్రులు.

"మీరు ఎంత చెప్పినా వినను, ఇన్నేసి నెలలు ఆయనకు దూరం కావటమే? నేను రాను, మీరే వచ్చి సాయం చెయ్యండి...ఆ పురుడు ఇక్కడే పోసుకుంటాను..." అంది.

ఇంకా ఏదో అనబోతే-

"ఏం చెప్పద్దు...నేను ఆయన్ను విడిచి ఒక్క రోజుకూడా వుండలేను..." అంది.

ఆ మాటలు విన్నాక శ్రీహర్ష ఛాతీ గర్వంగా పొంగింది.

ఆమెకు నచ్చచెప్పలేని ఆమె తల్లి దండ్రులు వెళ్ళిపోయారు.

అవకాశం వచ్చినప్పుడల్లా గర్వంగా -"మా ఆవిడ నాకు దూరమై వుండలేదండీ..."

అని నలుగురిలోనూ చెప్పుకోవడం మొదలు పెట్టాడు శ్రీహర్ష.

ఆ సమయానికి ఆమె తల్లి వచ్చింది.

నొప్పులు వస్తుంటే ఆ ఉదయం ఆమెను హాస్పటల్లో జాయిన్ చేశారు. మధ్యాహ్నం కొడుకును కంది. సాయంత్రం ఇంటికి వెళ్ళిపోతానని గొడవ చేసింది.

"కుదరదు... ఒక రెండు రోజులు హాస్పటల్లో వుండాలి." అన్నారు వాళ్లు.

అయినా మొండిగా మాట్లాడింది.

"మా వారు లేకుండా నేను ఉండలేను. నేను వెళ్ళిపోవల్సిందే..."

మొదటిసారిలాగే భర్తతోటే ఉంది అక్కడే పురుడు పోసుకుంది. హాస్పటల్లో రెండు రోజులు ఉంది. ఆ రెండురోజులూ భర్తనుతనతోటే హాస్పటల్లో ఉంచుకుంది మరొక ఏడాది గడిచేక శ్రీహర్షకి ప్రమోషన్ వచ్చింది.

డాక్టరమ్మ కోపగించుకుంది. అది చూసి శ్రీహర్ష అన్నాడు.

"పోనీలే... రెండు రోజులేగా...రాత్రిపూట వచ్చి నేను నీకు తోడు పడుకుంటాను. స్పెషల్ రూం కనుక ఇబ్బంది ఉండదు. నేను నీతోనే వుంటాను కదా !... నాకు దూరం అవుతావన్న బెంగ వుండదు..." అన్నాడు.

ఇక తప్పదన్నట్లుగా అంగీకరించింది. కానీ అప్పుడు కూడా భర్తకు దూరం కాలేదు"

మరో ఏడాది తర్వాత శ్రీహర్షకు వేరే ఊరు బదిలీ అయ్యింది.

"అక్కడ ఇల్లు చూసుకుని నీకు ఉత్తరం రాస్తాను. అంతవరకూ మీ వాళ్ళ ఇంటికి వెళ్లు" అన్నాడు శ్రీహర్ష.

అంతే... ముక్కు ఎగబీల్చుకుంటూ ఏడుపు ప్రారంభించింది.

"మీకు దూరమై ఈ రంపపుకోత నేను భరించలేనండీ. దూరం కమ్మని శాసించి నా గుండెల్లో గునపాలు గుచ్చకండి. ఏదో ఇల్లు దొరక్కపోదు. లేకపోతే దొరికేదాకా హోటల్లో ఉందాం... నేను మీతోపాటే వచ్చేస్తాను" అంది శ్రీహర్ష గుండెల మీద వాలిపోయి.

"సరే కానీ" అన్నాడు.

ఆమె అతనితోపాటే కొత్త ఊరికి సహగమనం చేసింది. అదృష్టం వల్ల ఇల్లు నాలుగు రోజుల్లో కుదిరిపోవడం అంతవరకూ హోటల్లో ఉండటం వేరే సంగతి.

మరో రెండు సంవత్సరాల తర్వాత ఆమె మళ్ళీ గర్భవతి అయింది. అప్పుడు కూడా ఆమె భర్తను విడిచి ఇటు పుట్టింటికి గానీ. అటు అత్తింటికి గానీ పోలేదు.

మొదటిసారిలాగే భర్తతోటే ఉంది అక్కడే పురుడు పోసుకుంది. హాస్పటల్లో రెండు రోజులు ఉంది. ఆ రెండు రోజులూ భర్తను తనతోటే హాస్పటల్లో ఉంచుకుంది మరొక ఏడాది గడిచేకా శ్రీహర్షకి ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చి. దాంతో క్యాంపులు మొదలయ్యాయి. అయినాకూడా ఆమె భర్తను విడిచిపెట్టి వుండలేదు

పిల్లలతోపాటే తనూ భర్తతో అతను ఏ ఊరు వెళ్తే అక్కడకు వెళ్ళింది

"ఎలాగూ విడిగా అన్ని ఊళ్లూ మన సొంత ఖర్చుతో చూడలేం...ఎంచక్కా ఆఫీసువాళ్ళ

ఛాన్సు ఇస్తుంటే ఎందుకు కాదనుకోవాలి? వెళ్ళిన ఊరికి చుట్టుపక్కల్లో కూడా ఏవైనా ముఖ్య ప్రదేశాలుంటే అవీ చూడవచ్చు" అని భర్తను ఒప్పించింది. భార్యనుకూడా తీసుకువెళ్తున్నందుకు అతనికి ఎక్కువ ఖర్చు అవుతోంది అని అనుకుంటే అది తప్పు. ఆఫీసు సొమ్మునే ఇతర ఖర్చుల పద్దులో చూపించి తన కుటుంబం ప్రయాణ ఖర్చులు చేస్తాడన్నది నిజం.

"పిల్లలు పెద్దయి స్కూల్లో చేరతారు. అప్పుడు నకు క్యాంపుపడుతుంది. అప్పుడెలా?" అడిగేడు శ్రీహర్ష.

"ఆ టైము వచ్చేసరికి మీరు క్యాంపులు మానెయ్యాలి. ఈ ఉద్యోగంలో క్యాంపులుమానడం కుదరకపోతే వేరే ఉద్యోగం చూసుకోవాలి. లేదా ఇంకోలా చెయ్యవచ్చు.

స్కూల్లో చేరే వయసు వచ్చేకా వాడిని మా అమ్మ దగ్గర వదిలేస్తాను. అక్కడే చదువుకుంటాడు. అప్పుడు మీతో క్యాంపు రావడానికి అభ్యంతరం వుండదు" అంది తేలిగ్గా.

ఆశ్చర్యపోయాడు శ్రీ హర్ష.

"అవును. నేను వాడికి దూరం కాగలను కానీ మీకు కాదు. మిమ్మల్ని నీనుంచి దూరం చెయ్యగలిగేది కేవలం నా మృత్యువే" అంది సునీతి.

సుతారంగా ఆమె నోరు మూశాడు శ్రీహర్ష.

"అవునండీ? మిమ్మల్ని విడిచి నేను బ్రతకలేను. ఈ విషయం ఒకటికి పదిసార్లు నాచేత చెప్పించకండి" అంది.



మరో ఆరు నెలలకు ఆమె తండ్రిపోయేడు. టెలిగ్రాం అందగానే సునీతి, శ్రీహర్ష బయలుదేరి వెళ్ళారు పిల్లతో రెండు రోజులు గడిచేకా.

"నేను వెళ్ళి పదకొండవ రోజుకు వస్తాను. నువ్వు వుండు" అన్నాడు శ్రీహర్ష.

"వద్దు. మీరు వెళ్ళిపోతే నేను ఉండలేను. నేనూవస్తే చూసే వాళ్ళకు బాగుండదు. కనుక మీరు కూడ వుండిపోండి. శలవు లేకపోతే జీతం నష్టం అయినా ఫర్వాలేదు. మీరు మాత్రం వెళ్ళవద్దు. మిమ్మల్ని విడిచి నేను వుండలేను" అంది సునీతి.

శ్రీహర్ష ఆలోచించేడు. తను లేకపోతే సునీతి వుండలేదు. ఆమె కూడా బయలుదేరితే లోకులు నవ్వుతారు కనుక తను వుండిపోవాలి.

భర్తతోపాటే పదకొండు రోజులు కాగానే బయలుదేరింది

"మరి కొన్ని రోజులు అమ్మకు తోడుగా వుండరాదూ? నేను బావగారితో చెప్తాను" అన్నాడు ఆమె అన్న.

"కుదరదు. ఆయనతోపాటు నేను వెళ్ళి తీరాలి. కావాలంటే అమ్మను కూడా పంపు..." అంది.

దాంతో అన్నగారికి కోపం వచ్చింది.

లెక్కచెయ్యలేదు సునీతి. భర్తతో బయలుదేరి వచ్చింది.

అందరి దృష్టిలో ఆమె ఆదర్శ గృహిణి అయింది.

"భర్తను విడిచి వుండలేని సాధ్వి..." "అనురాగమయి" అని బిరుదులు పొందింది.

ఎక్కువ రోజులు పుట్టింట్లో గడిపే భార్యతో భర్త అనేవాడు-

"ఆ సునీతిగారిని చూసి నేర్చుకో అలా వుండాలి. భర్తకు దూరమై ఆమె ఒక్కరోజు కూడా గడపలేదు."

ఒకరిద్దరు ఆమెను ఎదుటనే పొగిడేవారు.

శ్రీహర్ష గర్వంగా "నన్ను విడిచి నా భార్య బ్రతకలేదు..." అనేవాడు.

ఒకరోజు సునీతి స్నేహితురాలు సురుచి అంది.

"నువ్వు చాలా గొప్పదానివి. పెళ్ళిఅయ్యాకా భర్త తప్ప ఇక ప్రపంచం లేదని అనుకున్నావు తల్లిదండ్రుల గురించి ఏనాడూ చింతించలేదు నువ్వు."

సునీతి బాధగా దీర్ఘంగా నిట్టూర్చింది.

"అదేం కాదు. ఇదంతా కేవలం నా స్వార్థంతో చేస్తున్నాను. భర్తను కిట్టుదిట్టంలో ఉంచుకోవడం కోసం చేస్తున్నాను. నా భర్తకు 'ఆడపిచ్చి' ఎక్కువ. పెళ్ళికి ముందు చాలా మందితో గ్రంథం నడిపినట్లు నాకు రూఢిగా తెల్సింది. ఆ తర్వాత ఈ పెళ్ళి అయ్యాక కూడా అందమైన ఆడది కన్పిస్తే ఆకలిగా చూడటం, అవకాశం వస్తే అనుభవించాలని ఆశించటం గుర్తించాను. అతనికి

దూరమై నేను ఏ కాస్త అవకాశం కల్పించినా ముందుకు దూసుకుపోతాడు. అందుకే ఆ అవకాశం ఇయ్యకూడదని ఒక్క రాత్రి కూడా ఆయన్ను ఒంటరిగా వదలను. నేను వుంటే ఆ వెధవ పస్లు చెయ్యడు కనుక నేను అతన్ని విడిచి

పెట్టను. అందుకే పెళ్ళి అయి ఇన్ని సంవత్సరాలు గడిచినా ఆయనకు ఒక్కరోజు కూడా దూరం కాలేదు. పారిపోతాడనే భయంతో దొంగని

విడిచి పెట్టక అతని తోటే వుంటాడు పోలీసు. నేనూ అంతే. కానీ... దాని కోసం ఒక అందమైన వంక తయారు చేశాను. ఆయన్ను విడిచి

వుండలేనని చెప్పుకుంటాను. ఈరోజు కూడా పసి మనిషిని, పక్కింటి ఆవిడనీ చూసి వెకిలిగా నవ్వేనా మొగుడు నేను కళ్లు ఎర్ర చేస్తే సర్దుకుంటాడు.


పరిస్థితుల ప్రభావం వల్ల భార్య కొన్ని రోజులైనా భర్తకు దూరంగా కాక తప్పదు. భర్త

మీద నమ్మకం వున్న భార్య నిశ్చింతగా పుట్టింట్లో వుంటుంది. కానీ నాకు ఆ అదృష్టం లేదు. నా ఖర్మ. అంతే ఇది నా నియమం..."

అని అనుకుంది. మాటలు పెదవి దాటి రాక నిట్టూర్చింది.

ఈ సునీతి నియమం పాపం ఏం తెలుసు సురుచికి?

✱



ఎవర్ని తిట్టేది?

కొడుకు పదవ తరగతి మళ్ళీ తప్పాడని తెలియడంతో మండిపడసాగాడు మహేశ్వర రావ్.


"ఇన్ని సార్లు తప్పడానికి సిగ్గూ శరం లేదూ! అసలు నువ్వు నా కొడుకువేనా?" కోపంగా అరవసాగాడు.

"ఇంతకీ మీరు తిట్టేది ఎవర్ని? వాడినా-నన్నా..." చటుక్కునా భార్య అందుకోవడంలో కంగారుపడి పోయాడు మహేశ్వర రావ్.

—మాదిరెడ్డి సురేంద్రకుమార్ (నెల్లూరు)

(భార్య-భర్త జోకులపోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన జోకు)


# HAIR TRANSPLANT FOR BALDNESS



Before

AVAILABLE FOR THE FIRST TIME IN INDIA



After

A permanent surgical cure for baldness.
The transplanted hair grow exactly like the normal hair.

## HAIR TRANSPLANT CLINIC

M-75 (1st Floor) Connaught Circus (Opp. District Fire Station, Near Super Bazar), New Delhi-110 001.
Phone: 351137, 505989
(5.30 to 8 P.M.)

708, PADMA TOWER I
(7th Floor), 5 Rajendra Place, Pusa Road, New Delhi-110 008
Phone: 571037
(9.30 A.M. to 2 P.M.)

DETAILS SENT FREE ON REQUEST